

## ఆర్థిక వ్యవస్థలో

# ఆడిటింగ్ పాత్ర కీలకం

### హెచ్ఆర్ఎంఎల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో**

వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థలో ఆడిట్, అకౌంట్స్ శాఖ పాత్ర చాలా కీలకమని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. భారత ఆడిట్ అండ్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ కార్యాలయం(ఏజీ ఆఫీస్)లో సోమవారం నిర్వహించిన ఆడిట్ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్‌రెడ్డి ప్రసంగిస్తూ ప్రజాధనం పూర్తి సద్వినియోగం అవడంతో పాటు వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం ఖర్చు చేస్తున్న వ్యయాన్ని తగు విధంగా పరిశీలించే లక్ష్యంతో పని చేస్తున్న సీఏజీ, ఈ వారోత్సవాల ద్వారా ప్రజలకు అవగాహన కలిపిస్తుందని ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్న దశలో అనేక సవాళ్లు ఎదురవుతాయని వాటిని సమర్థంగా ఎదుర్కొనే యంత్రాంగాన్ని అన్ని విభాగాల్లో సన్నద్ధం చేయాలని ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో రైల్ ప్రస్థానంలో ఎదురైన అనేక సమస్యలను సవాళ్లను ఆయన వివరించారు. మెట్రో రెండో దశకు ప్రతిపాదనలను ప్రభుత్వం సిద్ధం చేసి రాష్ట్ర మంత్రిమండలి ఆమోదంతో కేంద్రానికి పంపామని ఆయన తెలిపారు. మొదటి దశలో ఆర్థికంగా, సామాజికంగా ఎదురైన అనేక సమస్యలను అధిగమించేలా ఈ రెండో దశలో మరింత పటిష్ఠంగా ప్రతిపాదనలను రూపొందించామని ఆయన వివరించారు. ఆడిట్ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో రీజినల్ కెపాసిటీ బిల్డింగ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ జనరల్ సి.శైలజ, తెలంగాణ ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఆడిట్ (సెంట్రల్) హేమ మునివెంకటప్ప, అకౌంటెంట్ జనరల్ ఆడిట్ పి. మాధవి, ప్రిన్సిపాల్ డైరెక్టర్ ఆఫ్ కమర్షియల్ ఆడిట్ నావల్ కిషోర్ పాల్గొన్నారు.

GOLCONDA TIMES NEWS
గోల్కొండ టైమ్స్
epaper.golcondatimes.com
19 Nov 2024 - Page 2